31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 07 మార్చి 2026 పేజీలు : 8

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక



**చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి 06 :** ఆర్చరీ క్రీడకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన క్రీడని మరియు క్రీడ ద్వారా విద్యార్థులకు జ్ఞాపకశక్తితో పాటు ఏకాగ్రత అభివృద్ధి చెందుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశా లలో విద్యార్థు లు రాష్ట్రస్థాయి ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటు వంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. క్రీడల వలన విద్యార్థులకు మానసిక ఉ ల్లాసంతో పాటు ఒత్తిడి నుండి ఉపశ మనం లభించడం జరుగుతుందని వారు తెలిపారుల. క్రీడల యొక్క ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు వివిధ రకాల క్రీడల పోటీలను నిర్వహించడం జరుగు తుందని మరియు వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు సైతం ఎంపిక చేస్తూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్నామని చెప్పారు. అసోసియేషన్ వారు నిర్వహించిన టువంటి జిల్లా స్థాయి పోటీలలో పాఠశాలకు 2లో

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను

# సమష్టిగా సక్సెస్ చేద్దాం








- కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అగ్రభాగాన నిలుపుదాం
- ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి
- అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి ప్రధాన లక్ష్యం
- ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 6 : రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో 99 రోజులపాటు ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగము ప్రజా ప్రతినిధులు ప్రజలు, అందరం కలిసి విజయవంతం చేద్దామని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి, కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో తీసుకెళ్లి అగ్ర భాగాన నిలుపుతామని పేర్కొన్నారు. ఒకవైపు సంక్షేమాన్ని మరోవైపు అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం పరుగులు పెట్టిస్తున్నదని తెలిపారు. రెండున్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు ,ఎమ్మెల్యేలు పెద్దపెల్లి ఎంపీ ఉమ్మడి జిల్లా పరిధిలోని కలెక్టర్లు సిపి, ఎస్పీలు అడిషనల్ కలెక్టర్లు అన్ని శాఖల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, ఆర్ అండ్ బి కి సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 99 రోజులపాటు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాలు పట్టణాల్లో ప్రధాన సమస్యలన పరిష్కారం.. రెండున్నర సంవత్సరాల ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశంలోనే మహత్తరమైన అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే తెలంగాణ మోడల్ అభివృద్ధిలో నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు బడ్జెట్ కేటాయించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని పేర్కొన్నారు. అత్యధికంగా పంట పండించడంలోనూ అత్యధికంగా ధాన్యాన్ని సేకరించడం లో తెలంగాణ ప్రభుత్వానికి సాటి ఎవరూ 2లో

### వ్యవసాయ రంగానికి బ్యాంకులు

## అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

- అదనపు కలెక్టర్ బి.ఎస్. లత




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 6 :** వ్యవసాయ రంగానికి బ్యాం కులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జగి త్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ కమిటీ సమావేశాన్ని ఐడీఓసీ సమావేశ మంది రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మాట్లా డుతూ జిల్లాలో వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకులు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించిన పంట రుణాలు, వ్యవసాయ టర్మ్ లోన్లు, పశు పోషణ, మత్స్యపంపకం మరియు అనుబంధ రంగాలకు బ్యాంకులు విస్తృతంగా రుణాలు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రైతుల ఆదాయం పెరగడానికి బ్యాంకులు, వ్యవసాయ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం 26 బ్యాంకులు 135 శాఖల ద్వారా సేవలు అందిస్తున్నాయన్నారు. జిల్లాలో మొత్తం బ్యాంకింగ్ వ్యాపారం రూ.16,910.36 కోట్లు కాగా, డిపాజిట్లు రూ.6,931.25 కోట్లు మరియు -అడ్వాన్సులు రూ.9,979.11 కోట్లు గా ఉన్నట్లు 2లో

### పరిశుభ్రమైన పట్టణాల దిశగా

## ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక

- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్
- జగిత్యాలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 6 :** పరిశుభ్రమైన పట్టణాల దిశగా ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, 2లో

## అభివృద్ధి ప్రదాత మంత్రి శ్రీధర్ బాబు



చురకలు ప్రతినిధి

**కమాన్‌పూర్ మార్చి 6 :** మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు పేర్కొన్నారు.మంథని నియోజకవర్గం - పెద్దపల్లి జిల్లాలోని 5 మండలాల్లోని గ్రామాలలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం క్రింద సీసీ రోడ్లు, డ్రైన్లు మరియు ఇతర అభివృద్ధి పనులకు గాను 6 కోట్ల 83 లక్షల నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు వైనాల రాజు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అభివృద్ధికి మారుపేరుగా శ్రీధర్ బాబు నిలుస్తున్నారని అన్నారు.మండలాల, గ్రామాల వారీగా నిధులు ఇలా విడుదలయ్యాయి.మంథని నియోజకవర్గంలోని పెద్దపల్లి జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన 6 కోట్ల 83 లక్షల నిధులకు సంబంధించిన గ్రామాల వివరాలు ఇలా ఉన్నాయి.మంథని మండలం :- 298 రూపాయలు మంజూరయ్యాయిలి గ్రామాల వారీగా అడవిసోమన్ పల్లి - 10 లక్షలు, ఆరెంద - 10 లక్షలుబెస్తపల్లి - 5 లక్షలు భట్టుపల్లి - 10 లక్షలు బిట్టుపల్లి - 5 లక్షలు,చిల్లపల్లి - 5 లక్షలు చిన్నఓదెల - 10 లక్షలు,దుబ్బపల్లి - 10 లక్షలు, ఎక్లాస్ పూర్ -- 10 లక్షల గద్దలపల్లి -- 10 లక్షలు గోపాల్ పూర్ -- 10 లక్షలు, గుమ్నూర్ (లక్ష్మీపూర్) -- 10 లక్షలు,గుంజపడుగు -- 15 లక్షలు, కాకర్లపల్లి -- 5 లక్షలు, కన్నాల (వేంపాడు) -- 10 లక్షలుఖానాపూర్ -- 10 లక్షలు ఖాన్సాయిపేట -- 15 లక్షలు లక్కేపూర్ -- 10 లక్షలు మైదుపల్లి -- 10 లక్షలు మల్లేపల్లి -- 10 లక్షలు నాగారం -- 10 లక్షలు, నగరంపల్లి -- 8 లక్షలు నాగేపల్లి (స్వర్ణపల్లి) -- 10 లక్ష పోతారం -- 15 లక్షలు, పుట్టపాక -- 10 లక్షలు, సిరిపురం -- 10 లక్షలు, సూరయ్యపల్లి -- 15 లక్షలు, తోటగోపయ్యపల్లి -- 10 లక్షలుఉప్పట్ల -- 10 లక్షలు, వెంకటాపూర్ -- 10 లక్షలు,ముత్తారం మండలం 110 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి.అడవిశ్రీరాంపూర్ -- 10 లక్షలు ధర్యాపూర్ - 10 లక్షలు హరిపురం - 10 లక్షలు ఇప్పలపల్లి - 10 లక్షలు జిల్లెల్లపల్లి - 5 లక్షలు, కేశనపల్లి - 10 లక్షలు,ఖమ్మంపల్లి (రంగయ్యపల్లి) -- 10 లక్షలు మచ్చుపేట - 10 లక్షలుమైదంబండ - 10 లక్షలు ముత్తారం - 5 లక్షలు,పారుపల్లి -- 5 లక్షలుపోతారం - 5 లక్షలు, సీతంపేట - 10 లక్షలు,రామగిరి మండలం :- 140 లక్షలు నిధులు విడుదలయ్యాయి.ఆదివారంపేట - 10 లక్షలు, బేగంపేట - 2 లక్షలు, బుధవారంపేట - 10 లక్షలు చందనాపూర్ - 10 లక్షలు, జల్లారం (సింగరెడ్డిపల్లి) - 10 లక్షలు కల్వచెర్ల - 5 లక్షలు లద్నాపూర్ - 10 లక్షలు లొంకకేసారం - 7 లక్షలు ముస్త్యాల - 2 లక్షలు, నాగేపల్లి - 4 లక్షలునవాబ్ పేట - 10 లక్షలు, పన్నూర్ - 15 లక్షలు,రాజాపూర్ - 10 లక్షలురత్నాపూర్ - 5 లక్ష సుందిళ్ళ 30-లక్షలు, కమాన్ పూర్ మండలం :- 85 లక్షలు నిధులు విడుదలయ్యాయి. గొల్లపల్లి - 10 లక్షలు,గుండారం - 10 లక్షలు, జూలపల్లి - 5 లక్షలు, కమాన్ పూర్ - 10 లక్షలు, నాగారం - 10 లక్షలు పెంచికల్ పేట - 5 లక్షలు, పేరపల్లి - 10 లక్షలురొంపికుంట - 20 లక్షలు సిద్దిపల్లి - 5 లక్షలు,పాలకుర్తి మండలం :- 50 లక్షల రూపాయలు విడుదలయ్యాయి.బామ్లానాయక్ తండా -- 20 లక్షలు,జీడి నగర్ - 10 లక్షలు,కన్నాల -10లక్షలు రాణాపూర్ - 10 లక్షలు,మంథని నియోజకవర్గం - పెద్దపల్లి జిల్లాలోని 5 మండలాలకు క్రింద 6 కోట్ల 83 లక్షల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి 5 మండలాల్లోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు మరియు పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి పట్టివేత..

## ఇద్దరు నిందితుల అరెస్ట్

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవుపేట శివారు లో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో కొండాపూర్ గ్రామానికి చెందిన బోరకుంట వెంకటేష్,కనుకుంట్ల కళ్యాణ్ అనే వ్యక్తులు నిషేధిత గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించి వారి నుండి 60 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని వ్యక్తులను అదుపు లోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్సై పి, ఉదయ్ కుమార్ తెలిపారు.యువత మత్తు పదార్థాలు, గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను పాడుచేసుకోవద్దని నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాలను వినియోగించిన, సరఫరా చేసినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి గురించి సమాచారం ఉంటే పోలీసులకు తెలుపాలని కోరారు.వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్సై స్పష్టం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను...

**మొదటి పేజీ తరువాయి....**లేరని స్పష్టం చేశారు. ఇరిగేషన్ తోపాటు విద్యుత్ రంగంలోనూ మంచి ఫలితాలు ప్రభుత్వం సాధిస్తుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ముందుండి 99 రోజుల పాటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్లు ముందుండి నడిపించాలని ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.సన్నాహక సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు సమష్టిగా సఫలీకృతంగా ఈ కార్యక్రమాన్ని అందరం కలిసికట్టుగా ఉంటూ 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి చేద్దామన్నారు. తద్వారా కరీంనగర్ జిల్లాను అగ్ర భాగాన నిలుపుదామని పేర్కొన్నారు.

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను రాజకీయాలకతీతంగా విజయవంతం చేయాలి..మంత్రి పొన్నం ప్రభాకర్..**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాజకీయాల కతీతంగా అందరు కలిసి విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్లు యంత్రాంగం ముందుండి విజయవంతం చేయడంలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఎక్కడ కూడా ఎటువంటి గ్యాప్స్ లేకుండా ఈ ప్రణాళిక ను సమర్థవంతంగా నిర్వహించేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పరిసరాల పరిశుభ్రత, రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో శిథిలావస్థలో ఉన్న టీవీలు కంప్యూటర్లు ఇతర వస్తువులను ఈ వేస్ట్ విధానం ద్వారా సేకరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒక బృహత్తరమైన ఆశయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారని ప్రజలందరూ పెద్ద బాధ్యతగా తీసుకొని సక్సెస్ చేయాలని పేర్కొన్నారు. ఇందులో వార్డు మెంబరు నుంచి సర్పంచులు, కౌన్సిలర్లు కార్పొరేటర్లు మున్సిపల్ చైర్మన్లు మేయర్లు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు అందరూ స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. రహదారి భద్రత కింద ప్రత్యేకంగా ఇందులో భాగంగా కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. సురక్షితంగా చేరుకోండి అనే నినాదంతో ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు హోంశాఖ రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో మహత్తరమైన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రహ వీర్ పేరిట తగిన ప్రోత్సాహం అందిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

### పరిశుభ్రమైన పట్టణాల దిశగా

# ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక

**మొదటి పేజీ తరువాయి...**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ సమీంద్ల వాణి శ్రీనివాస్ లు ప్రారంభించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా, సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ద్వారా పట్టణాల్లో పరిశుభ్రతను పెంపొందించడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం మరియు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రణాళిక బద్ధమైన మున్సిపాలిటీగా జగిత్యాల లక్ష్యంగా కృషి చేద్దామని తెలిపారు. ప్రజల భాగసామ్యముతోనే ఇది సాధ్యమవుతుందని కావున ప్రజలందరు మున్సిపాలిటీకీ సహకరించాలని చెత్తను తడి మరియు పొడిగా వేరు చేసి అందించాలని, ప్లాస్టిక్ నిషేదించాలని, సకాలములో పన్నులు చెల్లించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పట్టణ దిశగా అడుగులు పడాలంటే మార్పు ప్రజలతోనే సాధ్యమని, ప్రజలు చెత్త బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దని, ప్రజలు సంకల్పిస్తే వెంటనే మార్పు వస్తుందని కావున ప్రజలు సహకరించాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని సూచించారు. పట్టణ పరిశుభ్రత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ సమీంద్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణము, ప్రజలకు అందుబాటులో పుర సేవలు మరియు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యముగా మా పాలక వర్గం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరు మున్సిపాలిటి సహకరించాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.పట్టణంలో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ఆర్డీవో మధుసూదన్, కమిషనర్ స్పందన, కౌన్సిలర్లు పంబాల సుజాత రాము, బదుగు పద్మ రాజేందర్, బొల్లరపు స్వప్న గిరిధర్, దుమాల రాజ్ కుమార్, మొహమ్మద్ అయ్యూబ్ ఖాన్, తోపారపు లావణ్య రజనీకాంత్, క్యాదాసు నవీన్, కూతురు శేఖర్, మానపురి పవిత్ర మహేష్, శ్రీనివాస్, ఖాజా కమలోద్దీన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, అర్చిలు, మహిళా సంఘాల సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి




చురకలు ప్రతినిధి

**కమాన్ పూర్ మార్చి 6 :** పెద్దపల్లి జిల్లా మంథని ఎంపీడీవో కార్యాలయంలో వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణలో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ ఉప్పలేటి పుష్పలత, మరియు జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ సుచరిత , డిసిపి యూనిట్ శ్రావణ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రా ల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం ను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాల న్నారు. బాలల సంరక్షణ, మహిళా చట్టాలు, ప్రభుత్వ పథకాలు, ఉన్నత విద్య, లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు, సఖి సేవలు, ప్రభుత్వం అమలు చేస్తున్న టోల్ ఫ్రీ నెంబర్ లు 1098, 181, 14567, 155326, 15100 ల గురించి వార్డు సభ్యులకు వివరించారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని చెప్పారు.డి. అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.ఈ ఎం పి ఓ షబ్బీర్ అలీ, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, టీచర్లు ,క్యాడర్ ఎన్ జి ఓ సభ్యులు పాల్గొన్నారు.

### వ్యవసాయ రంగానికి బ్యాంకులు

## అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**మొదటి పేజీ తరువాయి...**సమావేశంలో తెలియజేశారు. జిల్లాలో క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 143.97శాతంగా నమోదైందని, ప్రాధాన్య రంగ రుణాల కింద బ్యాంకులు రూ. 6,565.70 కోట్లు రుణాలు అందించగా, అందులో వ్యవసాయ రంగానికి రూ. 5,044.52 కోట్లు రుణాలు అందించారన్నారు. బలహీన వర్గాలకు రూ. 4,168.71 కోట్లు, మహిళలకు రూ. 3,316.39 కోట్లు రుణాలు అందించారని, జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ. 8,847.86 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ. 5,927.27 కోట్లు (66.99శాతం ) సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా ప్రధాన్ మంత్రి ముద్ర యోజన కింద జిల్లాలో 39,104 మంది లబ్దిదారులకు రూ. 360.70 కోట్ల రుణా లు మంజూరు చేయబడ్డాయి. పథకం కింద లక్ష్యంగా పెట్టుకున్న 75 ప్రాజెక్టులలో 72 ప్రాజె క్టులకు రుణాలు మంజూరు చేశాయన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వం లక్ష్యం



**చురకలు విలేకరి,రాయికల్, మార్చి 6 :** మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ఆర్థికంగా ఎదగడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండలంలోని ధర్మాజీ పెట్ గ్రామంలో10లక్షలతో వెలుగు కీర్తి మహిళ సంఘం,కట్కాపూర్ గ్రామంలో 10లక్షల చొప్పున 20లక్షల నిధులతో సౌమిత్రి,లక్ష్మీ నరసింహ మహిళా సంఘం భవనంనిర్మాణానికి,వస్తాపూర్ గ్రామంలో 10లక్షల నిధులతో దుర్గా మాత మహిళా సంఘం నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి 10 లక్షల చొప్పున 4 మహిళా సంఘాల కు నేడు భూమిపూజ చేయటం శుభపరిణామం అన్నారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్పదని నూతన ప్రజా ప్రతినిధులు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతారన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం,త్రాగు నీరు,తదితర కార్యక్రమాలపై 99రోజుల కార్యాచరణ ను సద్వినియోగం చేసుకోవాలి.అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయం చేసుకోవాలని,ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ గౌతం రెడ్డి,ఎంపీడీవో చిరంజీవి,మండల పంచాయతీ అధికారి సుష్మా, సర్పంచ్ లు గంగారెడ్డి,గూగులోతు తిరుపతి, పడాల పూర్ణిమ,ఉప సర్పంచ్‌లు అంజాద్,గణేష్, సంజీవ్,పిఆర్ ఎఈ ప్రసాద్,మాజీ ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, సర్పంచులు బెజ్జంకి మోహన్,మండల నాయకులు రవీందర్ రావు,కోల శ్రీనివాస్,ఏనుగు మల్లారెడ్డి,రాజమౌళి, రాజిరెడ్డి,షేక్ ముజాహిద్,ధర్మరాజు, హరీష్,వెంకటేశ్,చిరంజీవి,మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్,శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యాచరణపై ప్రజలకు అవగాహన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మార్చి 6 :**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తు న్న 99 రోజుల ప్రజాపాలన కార్యా చరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని జగ్గాసాగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీడీఓ సురేష్ ఆధ్వర్యంలో 99రోజుల ప్రజా పాలన కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం ఈ ర్యాలీ యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,ఆరోగ్య సేవలు,పరిశుభ్రత మరియు గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజలు ప్రభుత్వ పథకాలను పూర్తిగా వినియోగించుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సంబంధిత అధికారులు సూచించారు. ఇందులో ఎంపిఓ మహేశ్వర్,మెడికల్ ఆఫీసర్ ఆంజిత్ రెడ్డి,సర్పంచ్ పుల్ల సాయి గౌడ్,ఉపసర్పంచ్ లక్మ చిన్నయ్య,ఏపీఎం అశోక్,కార్యదర్శి ప్రశాంత్ కుమార్,ఆర్ఐ ఉమేష్,వార్డ్ సభ్యులు,అంగన్వాడీ ఆశ కార్యకర్తలు, మహిళ సంఘాలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణలో దంత వైద్యుల పాత్ర కీలకం



**చురకలు విలేకరి, జగిత్యాల మార్చి 6 :**

నోటి లోపల వివిధ రకాల వ్యాధులను నివారించడంలో, చికిత్స చేయడంలో దంత వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని ప్రముఖ దంతవైద్య నిపుణులు,ఇంప్లాంటా లజస్ట్ డాక్టర్ హరి విక్రమ్ (అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్య శాల బ్రాహ్మణ వాడ జగిత్యాల)అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతీయ దంత వైద్య దినోత్సవం ను నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ హరి విక్రమ్ కు పుష్పగుచ్ఛములు అందించి శాలువాలతో సన్మానించారు. అనంతరం డాక్టర్ హరి విక్రమ్ మాట్లాడు తూ దంత పరిశుభ్రత లేకపోతే చిగుళ్ల వ్యాధులు, గుండె జబ్బులు వంటి అనారోగ్య సమస్యలు తలె త్తుతాయాన్నారు.ఈ సందర్భంగా రిటైర్డ్ తహసీల్దార్ పి.హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాథములు మాట్లాడు తూ దంత సమస్యలు నివారించడానికి అత్యుత్తమ,చికిత్స చేయడంలో డాక్టర్ హరి విక్రమ్ జిల్లాలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్ల నాయకులు పూసాల అశోక్ రావు, నాయిని సంజీవ రావు, కొయ్యడ సత్యనారాయణ, ఎం. డి. యాకూబ్, టీ బీసీ మహిళా జేఏ సీ జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి, గంగము జలజ, సింగం పద్మ, కరుణ, విజయలక్ష్మి, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా నరసింహుడి ఉత్తర దిగ్యాత్ర



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 6 :** ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి శుక్రవారం శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్తర దిగ్యాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో స్వామివారల ఉత్సవమూర్తులను సేవలపై ఆసీనులు చేసి మంగళ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ పట్టణంలోని ఉసిరిక వాగు వద్ద కు తీసుకువెళ్లారు.దారి పోడవున మహిళలు ,ప్రజలు స్వామివారిలకు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.ఉసిరిక వాగు వద్ద ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారాలను ఆసీనులు చేసి వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ధర్మకర్తలు నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయి, కొమురెల్లి పవన్, గుడ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న పొనుగోటి



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,మార్చి 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచంద్రం గౌడ్ ద్వితీయ కుమారుడి వివాహం శుక్రవారం చొప్పదండిలో జరుగగా మాజీ ఎంపీపీ,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.మండలంలోని పైడిపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగిన మల్లన్న బోనాల ఉత్సవంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో మహిళా సంఘభవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం కొత్తపేటకు చెందిన తాటిపర్తి కిషన్ రావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో పొనుగోటి తోపాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు సానిటరీ ప్యాడ్స్ పంపిణీ




**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 6 :** రోటరీ క్లబ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ధరూర్ క్యాంపు లోని జడ్పిహెచ్ఎస్లో చదువుతున్న 61 మంది బాలికలకు పునర్వినియోగ సానిటరీ ప్యాడ్సు జగిత్యాల జిల్లా విద్యాధికారి కె రాము పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కె రాము,రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ,రాజు,గైనకాలజిస్టు డాక్టర్లు అరుణ,హరిత,కార్యక్రమ సమన్వయకర్త విద్యా దేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, షబానా విద్యార్థిని తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 6 :** జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామంలో మడేలేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్సిలో పారిశుద్ధ్య పనులు



**చురకలు విలేకరి, ఇబ్రహీం పట్నం, మార్చి 6 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పారిశుద్య పనులు చేపట్టి, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సిహెచ్.గణేష్, తహసీల్దార్ వరప్రసాద్, ఎస్ఐ జి.నవీన్ కుమార్, వైద్యాధికారి డా.వనజ, సర్పంచ్ బద్దం గోపి, ఏపిఎం శంకర్, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తొంభై ఏళ్ల రంగస్థల వైభవం...అలరించిన సతీ సావిత్రి నాటకం

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**





తెలంగాణలో పౌరాణిక నాటక సంప్రదాయాన్ని దాదాపు శతాబ్ద కాలంగా అచంచలంగా కొనసాగిస్తున్న అరుదైన కళా సంస్థల్లో ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ నాట్యమండలి ఒకటి. తొంభై సంవత్సరాల చరిత్రను కలిగిన ఈ నాటక మండలి కేవలం ఒక కళా సంస్థగా మాత్రమే కాకుండా, ప్రాంతీయ సాంస్కృతిక సంపదకు ప్రతీకగా నిలిచింది. ఆధునిక వినోద మాధ్యమాలు విస్తృతంగా పెరిగిన ఈ కాలంలో కూడా పౌరాణిక నాటకాలకు ప్రాణం పోస్తూ, కళా సేవను ధర్మంగా భావిస్తూ తమ ప్రస్థానాన్ని కొనసాగించడం ఈ మండలి ప్రత్యేకత. ప్రతి సంవత్సరం దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే నాటక ప్రదర్శనలు ఈ సంప్రదాయానికి జీవం పోసే ముఖ్యమైన ఘట్టంగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన సౌజన్యంతో శేషప్ప కళా వేదికపై నిర్వహించిన “సతీ సావిత్రి” పౌరాణిక నాటక ప్రదర్శన ప్రేక్షకులను ఆహ్లాద పరిచింది.పౌరాణిక నాటకాలలో అత్యంత ఆదర్శవంతమైన కథాంశంగా నిలిచిన సావిత్రి సత్యవంతుల గాథ భారతీయ సంస్కృతిలో స్త్రీ ధర్మనిష్ఠకు, పాతివ్రత్య మహిమకు ప్రతీకగా నిలిచింది. మహాభారతం లోని వన పర్వంలో ప్రస్తావించ బడిన ఈ కథ శతాబ్దాలుగా భారతీయ సాహిత్యం, కళలు, నాటక రంగాలలో విశేష ప్రాచుర్యాన్ని పొందింది. అదే గాథను ధర్మపురి నాట్యమండలి కళాకారులు రంగస్థలంపై సజీవ రీతిలో ఆవిష్కరించడం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది.ఈ నాటకానికి సీనియర్ జర్నలిస్టు, సాంస్కృతికాభిమానిగా పేరుపొందిన సంగనభట్ల రామ కిష్టయ్య దర్శకత్వం వహించడం ప్రత్యేకత. రంగస్థల అనుభవం, పౌరాణిక సాహిత్యంపై అవగాహన, నటుల సామర్థ్యాలను సమన్వయ పరిచే నైపుణ్యం ఆయన దర్శకత్వంలో స్పష్టంగా ప్రతిఫలించింది. కథా గమనాన్ని సమతుల్యంగా నడిపిస్తూ భావోద్వేగాలను ప్రేక్షకులకు చేరే విధంగా నిర్మాణాన్ని తీర్చిదిద్దారు. పాత్రల ప్రవేశాలు, సంభాషణల క్రమం, సంగీత విభాగం, వేదిక విన్యాసం వంటి అంశాలను సమన్వయ పరిచిన తీరు నాటకాన్ని మరింత సమగ్రంగా నిలిపింది.నాటకానికి సంగీత దర్శకత్వాన్ని వేములవాడ దేవస్థాన ఆస్థాన విశ్రాంత విద్వాంసులు కొంటికర్ల రామయ్య నిర్వహించారు. పౌరాణిక నాటకాలలో సంగీతం అత్యంత ప్రాధాన్యమైన అంశం. భావాన్ని మలిచే శక్తి సంగీతానికి ఉంది. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని రాగాలాపనలను సందర్భానుసారంగా వినిపించడం ద్వారా ప్రేక్షకుల మనసులను కట్టి పడేశారు. వివిధ రాగాలలో ఆలపించిన పద్యాలు కథా గమనానికి అనుగుణంగా సాగి నాటకానికి శ్రావ్య సౌందర్యాన్ని తీసుకు వచ్చాయి. సంగీతం మరియు సంభాషణల సమన్వయం నాటకాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చింది. ఈ ప్రదర్శన విజయవంతం కావడంలో చెన్నూరు రమేష్ అందించిన సహకారం కూడా విశేషంగా నిలిచింది.రంగస్థల ప్రదర్శనలో నటుల ఆహార్యం, మేకప్ ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. పౌరాణిక పాత్రల వైభవాన్ని ప్రేక్షకులకు స్పష్టంగా ప్రతిబింబించడానికి తగిన మేకప్ అవసరం. హైదరాబాద్‌కు చెందిన పరమేశ్వర్ బృందం ఈ బాధ్యతను నిర్వర్తించింది. వారి మేకప్ నైపుణ్యం వల్ల ప్రతి పాత్ర తన స్వరూపాన్ని స్పష్టంగా వ్యక్తపరచ గలిగింది. ముఖ్యంగా దేవతా పాత్రలు, అమ్మవారు, నారద, యమధర్మరాజు వంటి పాత్రలు వేదికపై నిజమైన పౌరాణిక వాతావరణాన్ని సృష్టించాయి. ఈ నాటక ప్రదర్శనను కాకర్ల దత్తాత్రి, ముత్యాల సురేష్ నిర్వహించారు. వేదిక ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ, కళాకారుల సమన్వయం వంటి అంశాలను సమర్థంగా నిర్వహించడం ద్వారా ప్రదర్శన విజయవంతం కావడానికి తోడ్పడ్డారు. దేవస్థాన సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని కలిగించింది. బ్రహ్మోత్సవాల సందర్భంలో నిర్వహించిన ఈ నాటక ప్రదర్శన ఆధ్యాత్మికతకు కళారూపాన్ని జోడించినట్లుగా నిలిచింది.నాటకంలో యమధర్మరాజు పాత్రలో మునిగాల కిషన్ అత్యంత ప్రభావవంతంగా నటించారు. యముని పాత్రకు అవసరమైన గంభీరత, అధికార ధ్వని, హావభావాలు ఆయన నటనలో ప్రతిఫలించాయి. ముఖ్యంగా సావిత్రి యముని వెంట వెళ్లే సన్నివేశాలలో ఆయన సంభాషణల తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. యమధర్మరాజు పాత్రకు తగిన నాటకీయతను సమర్థంగా ఆవిష్కరించారు.

**సత్యవంతుని పాత్రలో సహజ నటులు**

కొరిడె నరహరి నటన కూడా విశేషంగా నిలిచింది. సత్యవంతుని స్వభావంలో కనిపించే ధైర్యం, వినయం, ప్రేమాభిమానాలను ఆయన నటనలో చక్కగా ప్రతిబింబించారు. సావిత్రితో సంభాషించే సన్నివేశాలలో ఆయన ప్రదర్శించిన సహజత్వం ప్రేక్షకులను కట్టి పడేసింది.నాటకానికి ప్రధాన ఆకర్షణగా నిలిచిన సావిత్రి పాత్రను సంగనభట్ల అలియాస్ నారంభట్ల ప్రతిభ సమర్థంగా పోషించారు. పాతివ్రత్య మహిమను ప్రతిబింబించే ఈ పాత్రలో అవసరమైన భావ వ్యక్తీకరణ, హావభావాలు, సంభాషణల నైపుణ్యం ఇద్దరిలోనూ స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా యమధర్మరాజుతో జరిగే వాదోపవాద సన్నివేశాలలో ఆమె నటన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. పౌరాణిక నాటకాల్లో స్త్రీ పాత్రలకు ఉండే గంభీరతను చక్కగా ఆవిష్కరించారు.నారద మహర్షి పాత్రలో సంగనభట్ల సంజీవ్ తనదైన శైలిలో ఆకట్టుకున్నారు. నారదుని పాత్రలో ఉండే చమత్కార స్వభావం, జ్ఞానం, ఆధ్యాత్మికతను ఆయన సమతుల్యంగా ప్రతిబింబించారు. నారదుని ప్రవేశ సన్నివేశాలు, తదనుగుణ పాటలు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని కలిగించాయి. అశ్వపతి మహారాజు పాత్రలో పాలెపు చంద్రమౌళి గంభీరమైన నటనను ప్రదర్శించారు. సావిత్రి తండ్రిగా ఆయన చూపిన అనురాగం, ఆందోళన భావాలు సహజంగా కనిపించాయి. ధ్యుమత్సేనుని పాత్రలో సంగనభట్ల నరసయ్య తన అనుభవాన్ని చూపించారు. అంధుడైన రాజు పాత్రలో ఆయన చూపిన భావ వ్యక్తీకరణ నాటకానికి గాఢతను తీసుకు వచ్చింది.శారద్వతుని పాత్రలో కాకర్ల అమర్, విష్ణుదత్తుని పాత్రలో కాకర్ల అనిల్ తమ పాత్రలకు న్యాయం చేశారు. సావిత్రి అమ్మవారి పాత్రలో చిన్నారి బుగ్గారపు మయూఖ తన తొలి ప్రదర్శనలోఆధ్యాత్మిక భావాన్ని ప్రతిబింబించారు.భటులుగా సంగనభట్ల లక్ష్మీకాంతన్న మరియు సూరజ్ నటన కూడా సహజత్వంతో ఆకట్టుకుంది. ఈ నాటక ప్రదర్శనలో ప్రత్యేకంగా నిలిచిన అంశం హావభావాల ప్రదర్శన. పౌరాణిక నాటకాల్లో సంభాషణలతో పాటు హావభావాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి నటుడు తన పాత్రకు తగిన భావ వ్యక్తీకరణను ప్రదర్శించడం వల్ల నాటకానికి జీవం వచ్చింది. ప్రేక్షకులు పాత్రలతో భావోద్వేగంగా అనుసంధాన మయ్యేలా కళాకారులు తమ ప్రతిభను చూపించారు. రాగా లాపనలు కూడా ఈ నాటకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రాగాలలో ఆలపించిన పద్యాలు కథా భావాన్ని మరింత ప్రభావవంతంగా ప్రేక్షకులకు చేరవేశాయి. సంగీతం, సంభాషణలు, నటన మూడు సమన్వయంగా సాగడంతో నాటక ప్రదర్శన ఒక సంపూర్ణ కళారూపంగా నిలిచింది. రంగస్థల అలంకరణ, వస్త్రాలంకరణ కూడా నాటకానికి ప్రత్యేక శోభను తెచ్చాయి. పౌరాణిక పాత్రలకు తగిన విధంగా రూపొందించిన వస్త్రాలు, ఆభరణాలు,కిరీటాలు ప్రేక్షకులను ఆ కాలంలోకి తీసుకెళ్లినట్లుగా అనిపించాయి. వేదికపై ఏర్పాటు చేసిన దృశ్యాలంకరణ కూడా కథా గమనానికి అనుగుణంగా ఉండటం వల్ల నాటక ప్రదర్శన మరింత ప్రభావవంతంగా నిలిచింది. ఈ నాటక ప్రదర్శనకు చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఆబాలగోపాలం హాజరై ఆసక్తిగా వీక్షించడం విశేషం. ఆధునిక వినోదాల మధ్యలో కూడా పౌరాణిక నాటకాలకు ప్రజల్లో ఉన్న ఆదరణనుఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ నాటకాలు సంస్కృతి, ఆధ్యాత్మికత, సాంప్రదాయ విలువలను తరతరాలకు అందించే ముఖ్యమైన సాధనాలుగా నిలుస్తున్నాయి .ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ నాట్య మండలి ప్రదర్శనలు కేవలం వినోదం మాత్రమే కాకుండా సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు చేసిన గొప్ప సేవగా భావించవచ్చు. తొంభై సంవత్సరాల చరిత్రను కలిగిన ఈ సంస్థ ఇప్పటికీ పౌరాణిక నాటక సంప్రదాయాన్ని కాపాడుతూ ముందుకు సాగడం విశేషం. కొత్త తరానికి ఈ కళారూపాన్ని పరిచయం చేస్తూ కళా సంస్కృతిని జీవంతంగా నిలబెట్టడం వారి ప్రధాన లక్ష్యంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన “సతీ సావిత్రి” నాటక ప్రదర్శన కేవలం ఒకకళా కార్యక్రమం గా మాత్రమే కాకుండా సాంప్రదాయ నాటక రంగ వైభవాన్ని మరోసారి స్మరింప జేసిన సాంస్కృతిక వేడుకగా నిలిచింది.కళాకారుల ప్రతిభ, నిర్వాహకుల కృషి,దేవస్థాన ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వం లోని ధర్మ కర్తల, సిబ్బంది సహకారం కలిసి ఈ ప్రదర్శనను విజయవంతం చేశాయి. ధర్మపురి నాట్యమండలి వంటి సంస్థలు కొనసాగుతున్నంత కాలం పౌరాణిక నాటక సంప్రదాయం చిరస్థాయిగా నిలిచిపోతుందని ఈ ప్రదర్శన మరోసారి స్పష్టం చేసింది.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 6 :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పొట్టవత్తిని సతీష్ అన్నారు.శుక్రవారం కన్నాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన 99రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత,పారిశుధ్యంపై గ్రామసభలో చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు × సహకరించాలని,తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,కౌన్సిలర్లు, కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమం




**చురకలు విలేకరి, వెల్లటూర్, మార్చి 6 :** వెల్గటూర్ మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బండమీది కవిత ఆధ్వర్యంలో ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో పాలకవర్గ సభ్యులు,మండల అధికారులు,మహిళ సంఘాల సభ్యులు శ్రమదానం చేశారు. మార్చి 6 నుండి 15 వరకు ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు, వార్డు సభ్యులు సందీప్ రెడ్డి, సుమత, లత సురేష్, శిరీష్, నరేష్, ఎంపిడివో వెంకటప్రసాద్, తహసీల్దార్ ఆర్.శేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబారీపేటలో వైద్య శిబిరం



**చురకలు విలేకరి, వెల్లటూర్, మార్చి 6 :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వెల్గటూర్ మండలంలోని అంబారీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏఎంసి చైర్పర్సన్ గుండాటి గోపిక జితేందర్, డిప్యూటి డిఎంహెచ్లో డా.శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా 259 మంది పరీక్షించి, రక్తపరీక్షలు, బిపి, ఆర్బిఎస్, పిఓపి సెమెర్ టెస్టు నిర్వహించి మందులను అందించారు. 27 మందిని జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దర్శనాల నరేష్, వైద్యులు జావిద్ అలీ, రూహి మంజూర్, లావణ్య, సాయికిరణ్, వికాష్, నేహా తబస్సుమ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ల పంపిణీ



**చురకలు విలేకరి,కోరుట్ల, మార్చి 6 :** కోరుట్ల నిత్యసాయి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఐలాపూర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రాబోయే ఎస్సెస్సీ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఇన్చార్జ్ సుమ, ట్రస్ట్ సిబ్బంది వినీత, పాఠశాల హెడ్ మాస్టర్ నరసింహమూర్తి, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# గణనాథునికి ఘనంగా పూజలు

**-శ్రీ విఘ్నేశ్వరుని దర్శించుకున్న భక్తులు**
**-సంకష్టహర చతుర్థి దీక్షతో సంకటాలు తొలుగుతాయి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** సంకష్టహర చతుర్థి పురస్కరించుకొని శుక్రవారం మంథని పట్టణంలోని శ్రీవిఘ్నేశ్వరుని ఆలయం లో భక్తులు ఘనంగా పూజలు



నిర్వహించారు.ప్రతి నెలలో పౌర్ణమి తరువాత వచ్చే చవితి తిథిని సంకష్టహర చతుర్థిగా పరిగణిస్తారు. గణపతికి ఎంతో ప్రీతిపాత్రమైనది చవితి తిథి.పాల్గుణ మాసం శుక్లపక్షం శుక్రవారం రోజున సంకష్టహర చతుర్థి దీక్ష చేపట్టిన భక్తులకు రాత్రి 8.26 నిమిషములకు చంద్రోదయం కాలం. చంద్రోదయ సమయమునకు చవితి తిథి ఉంటే సంకష్టహర చతుర్థిగా పరిగణిస్తారు.మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో సిద్ధి బుద్ధి సమేతంగా వెలసిన శ్రీ మహాగణపతి దేవాలయంలో భక్తులు విశేష సంఖ్యలో విఘ్నేశ్వరుని దర్శించుకున్నారు.ఈ రోజున గణపతి మహాగణపతి అనే నామంతో పూజలు అందుకున్నారు. మానవులు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సంకటాలను తొలగించుకోవడానికి ఈ దీక్ష చేపడతారు.ఏ శుభ కార్యం చేయాలన్నా మొదట విగ్నేశ్వరున్ని పూజించడం మన సాంప్రదాయం.శ్రీ విఘ్నేశ్వరుని కృప ఉంటే ఇలాంటి కష్టములు దరి చేయవు.ఎలాంటి కష్టములైన తొలగి పోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

## దుమాల అక్కపెళ్ళి బుగ్గ తండా మీదుగా

# మరిమడ్లకు బస్సు ప్రారంభం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 06 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల అక్కపెళ్ళి బుగ్గ రాజేశ్వర తండా గ్రామాల మీదుగా మరిమడ్ల వరకు సిరిసిల్ల టిజిఎస్ ఆర్టీసి బస్సును శుక్రవారం ప్రారంభించారు, ప్రతిరోజు సిరిసిల్ల ఆర్టీసీ డిపో నుండి ఉదయం 6:00 గంటలకు బయలు దేరుతుందని మరిమడ్ల కు ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుందని అక్కడినుండి మళ్లీ తిరుగు ప్రయాణమై సిరిసిల్ల పాత బస్టాండ్ కు సాయంత్రం 4:30 గంటలకు చేరుకుంటుందని మళ్లి 4:30 గంటలకు బయలుదేరి దుమాల అక్క పెళ్లి బుగ్గ తండా




మీదుగా మరిమడ్లకు చేరుకుంటుందని మరిమడ్ల నుండి తిరిగి డిపోకు రాత్రి చేరుకుంటుందని సిరిసిల్ల డిపో ఎస్టిఐ వర్జా నాయక్ తెలిపారు.మా గ్రామానికి బస్సు రావడం చాలా సంతోషంగా ఉందని బస్సు రావడానికి కృషి చేసిన రోడ్డు రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు,సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా బస్సుకు అర్టీసి బస్సుకు గోబ్బరి ఆకులతో రంగు రంగు పూలతో అలంకరించి టెంకాయలు కొట్టి బస్సును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సోమారపు శరవిందు మాదాసు స్రవంతి బాబు,అజ్మీర తిరుపతి నాయక్,ఉప సర్పంచ్‌లు గుర్రం విశాల్,మందాటి బాబుయాదవ్‌లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎవరికి జంగా అంజిరెడ్డి పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గోగురి ప్రదీప్ రెడ్డి,భూమిరెడ్డి మందాటి దేవేందర్ యాదవ్ మొగుళ్ళ మధు యాదవ్ కర్రోళ్ల రాజు మొగుళ్ళ గోపాల్ బట్టు రాజు నిమ్మల చందు రామిళ్ళ బాబు గుర్రపు సాయి కోరుకుంట్ల దావీద్ దండు లక్ష్మీనారాయణ జంపల్లి నరేష్‌లు ప్రారంబోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్బిఐ క్లస్టర్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోండి

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** కమాన్‌పూర్ మండలం సిద్ది పల్లెలో నూతనంగా ప్రారంభించిన ఎస్బిఐ క్లస్టర్ పాయింట్‌ను సద్వినియోగం చేసుకోవాలి అని బ్యాంకు మేనేజర్ నర్సింగరాజు కోరారు. శుక్రవారం సిద్దిపల్లెలో ఎస్బిఐ బ్యాంకు కస్టమర్‌సర్వీస్ పాయింట్ ప్రారంభించిన మేనేజర్ ప్రారంభించారు.కమాన్‌పూర్ మండలం సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని శాలపల్లె పోచమ్మ గుడి సమీపన (పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో) శుక్రవారం ఎస్బిఐ బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ ను కమాన్ పూర్ బ్రాంచ్ మేనేజర్ నర్సింగ్ రాజు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ఆదివరాహా మండల సమైక్య తరపున బిజినెస్ కరస్పాండెంట్ ఏజెంట్ బంగారు శిరీష ఈ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ.. ప్రజలకు సులభంగా బ్యాంకింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ (సిఎస్‌పి)ను ప్రారంభించినట్లు ఈ సందర్భంగా మేనేజర్ తెలిపారు.ఈ కేంద్రం ద్వారా నగదు జమ,నగదు ఉపసంహరణ,ఆధార్ ఆధారిత లావాదేవీలు,ఖాతా సేవలు,తదితర బ్యాంకింగ్ సౌకర్యాలు ప్రజలకు



అందుబాటులోకి రానున్నాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, వ్యాపారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శివారెడ్డి, ఏపీఎం పద్మ, సిద్దిపల్లె గ్రామ సర్పంచ్ బంగారు కళ్యాణి మహేష్, మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, సీసీలు బిక్షపతి, మల్లేశం, ఎమ్మెస్ ఓబీ లు అధ్యక్షురాలు శిరీష, కార్యదర్శి పద్మ, కోశాధికారి రూప, బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగ బాద్యతలు స్వీకరించిన సీఐ వెంకటేష్

**-స్వాగతం పలికిన ఎస్సై రాహుల్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 06 :** ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఓదెల వెంకటేష్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ




పని చేసిన సిఐ శ్రీనివాస్ గౌడ్ బదిలీపై హైదరాబాద్ వెళ్లారు. దీంతో నూతన సిఐ గా ఓదెల వెంకటేష్ శుక్రవారం బాధ్యతలను స్వీకరించేందుకు రాగా ఎస్సై రాహుల్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## వివో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 06 :** ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక కోటి 20లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాట్టి నర్సయ్య అన్నారు.బొప్పాపురం గ్రామంలో మహిళా వివో బిల్లింగ్ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్‌రెడ్డి ఏఎంసి చైర్మన్ షేక్ సాబేర భేగంలు శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోమ్మాటి నరసయ్య మాట్లాడుతూ బొప్పాపూర్ గ్రామాభీవృద్ధి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరిన్ని నిధులు ఇప్పించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి ఉపసర్పంచ్ కొండాపురం వెంకట్ రెడ్డి నాయకులు ముత్యాల బాల్రెడ్డి,ల్యాగల నారాయణరెడ్డి,కొండాపురం శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పద్మా రెడ్డి నాయకులు బండారి బాల్ రెడ్డి సత్తిరెడ్డి,మెండే శ్రీనివాస్‌రెడ్డి వార్డు సభ్యులు మహిళా సంఘాల విఓలు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై కలెక్టర్కు ఫిర్యాదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 06 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామ ఐకెపి నిర్వహణ లోపం వల్ల నిధుల దుర్వినియోగం పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వెంకటాపూర్ ఉపసర్పంచ్ గొట్టే శ్రీకాంత్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గ్రామస్తులు కలెక్టరేట్‌కు వెళ్లి జిల్లా కలెక్టర్కు గురువారం సాయంత్రం ఫిర్యాదు చేశారు.వెంకటాపూర్ గ్రామంలో ఐకెపి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు రైతుల నుండి వరిధాన్యం కొనుగోలు చేసి విక్రయించగా వచ్చిన కమిషన్ ఎంత ఖర్చు అయిన డబ్బు ఎంత ఐకెపి వారు లెక్కలు చెప్పడం లేదు ఐకెపీ ద్వారా విడుదలైన డబ్బులను వెంకటాపూర్ గ్రామంలోని ముగ్గురు ఐకెపి సీఏలు ఈ ప్రాతిపదికన వినియోగించారు లేదా ఖర్చు చేశారు అన్నదానిపై అవినీతి జరిగింది అని తెలుస్తుంది ఐకెపి నిర్వహణకు సంబంధించి లెక్కలను పక్కగా వారితో చూపించాలని ఉపసర్పంచ్ గొట్టే శ్రీకాంత్ ,సర్పంచ్ భర్త మేడిశెట్టి బాలయ్య ఆధ్వర్యంలో ఆరుగురు సంతకాలు చేసి కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.

## మత గురువుకు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** కమాన్‌పూర్ మండలం గుండారం మజీద్ మత గురువు అయిన శుక్రవారం జబ్బార్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆయనను ప్రత్యేక టవ్వాలతో సన్మానించారు.ఈ రంజాన్ నెలలో పవిత్ర మాసం పురస్కరించుకొని ఆయన తరావీ నమాజ్ చేయించడం జరుగుతుంది.దీంతో ఆయనకు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఖలీల్ ఖాన్,మతీన్ ఖాన్,మోబీన్,జలీల్, సయ్యద్ ఇమామ్,హసన్,లాయక్,అహ్మద్ షేరు,బషీర్,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు నెలరోజుల గ్రాసరీస్ పంపిణీ

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని మరింత పోషకవంతంగా అందించాలనే ఉద్దేశంతో కమల ఫౌండేషన్ అధ్యక్షులు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాల ఆంగ్ల ఉపాధ్యాయులు సాదుల వెంకటేశ్వర్లు సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సుమారు రూ.3000/- విలువైన నిత్యావసర సరుకులు పాఠశాలకు అందజేశారు. 10 కేజీల పప్పులు,6 కేజీల నూనె, అల్లం,పసుపు,కారం,ఉల్లిగడ్డలు, ఆలు గడ్డలు మరియు వంటకు అవసరమైన ఇతర సరుకులు పాఠశాలకు అందజే



యడంతో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం మరింత రుచి కరంగా,పోషక వంతంగా ఉండేలా ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువు లో మెరుగైన ఫలితాలు సాధించాలంటే పోషకాహారం ఎంతో అవసరమని సాదుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ లక్ష్యంతో 2025 జూన్ నెల నుండి ప్రతినెలా పాఠశాలకు నిత్యావసర సరుకులు అందజేస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగి స్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అబ్దుల్ హాయ్ జావీద్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ విధంగా సహకారం అందించడం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా సాదుల వెంకటేశ్వర్లు చేస్తున్న సేవా కార్యక్ర మాలను ప్రశంసిస్తూ, సమాజంలోని దాతలు మరియు సేవాభావం కలిగిన వారు విద్యాభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల ఆరోగ్యం మరియు విద్యాభివృద్ధికి దోహదపడటమే కాకుండా సమాజంలో సేవా భావాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి 'పొన్నం' కానుక

**-గ్రామంలో ఆడపిల్ల పెళ్లికి రూ.5,016 కట్నం అందజేత**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 06 :** తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ హామీలు నెరవేర్చడంలో మండలంలో ఆదర్శంగా నిలుస్తున్నారు. పంచాయతీ ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన మాట గెలిచిన తర్వాత విస్మరించకుండా నెరవేరుస్తున్నారు. గెలిచిన వారం రోజుల్లోనే తాగునీటి సమస్య పరిష్కరించారు. మంచినీటి బావి నుంచి పైపులైన్ నిర్మించి నీటి సరఫరా ప్రారంభించారు. ఇక గ్రామంలో కోతుల సమస్య తీర్చేందుకు చర్యలు చేపట్టారు, కుల సంఘాలు, గ్రామస్తుల సహకారంతో కోతులను ఊరి నుంచి తరిమే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇక తాజాగా మరో కీలక హామీ అయిన పొన్నం కానుకను శుక్రవారం అందించారు. గ్రామానికి చెందిన కోలిపాక లక్ష్మి --భూమయ్య గార్ల కూతురు కోలిపాక అనూష వివాహం శుక్రవారం జరిగింది. పెళ్లికి హాజరైన సునీత అనిల్‌గౌడ్ పొన్నం కానుకగా రూ.5,016 నగదు అందించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ త్వరలోనే గ్రామంలో జన్మించిన ఆడబిడ్డలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ హామీ కూడా నెరవేర్చేందుకు ప్రణాళిక రూపొంది స్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు ఇచ్చిన ప్రతీ హామీ నెరవేరుస్తానని, హామీ ఇవ్వని పనులు కూడా చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్,వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్ నాయకులు కొలిపాక రాములు,బినపెల్లి బాలయ్య, కొలిపాక రాజయ్య, కొలిపాక మల్లయ్య, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక రాములు, కొలిపాక అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్ర, యోగ నారసింహుల ఉత్తర దిగ్యాత్ర

**రామ కిష్టయ్య సంగన భట్ల...**



ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్ర వారం సాయంత్రం శ్రీయోగానంద,ఉగ్ర నారసింహ స్వాముల ఉత్సవ మూర్తుల ను వేదమంత్రాల మధ్య మంగళ వాద్యాలు తోడురాగా, పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించి, ఉత్తర దిగ్యాత్రలో భాగంగా, క్షేత్ర శివారులో గల ఉసిరికచెట్ల వాగు వద్ద, సనాతన పద్ధతి ప్రకారం స్వాములను ఆసీనులు గావించారు. దేవస్థాన ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ్ శర్మ, అర్చక పౌరోహితులు సంతోష్ శర్మ, సంపత్ కుమార్, రాజగోపాల్ శర్మ, ప్రవీణ్ శర్మ,అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు,చిలుక ముక్కు రమణాచార్య,అరుణ్,నేరెళ్ల వంశీకృష్ణ, తదితరులు ప్రత్యేక అర్చనలు గావించారు. మార్గ మధ్యలో పుర భక్తులు మంగళ హారతులతో స్వాములకు స్వాగతం పలికారు. తమ వద్దకు అపురూపంగా ఏడాదికోసారి ఏతెంచే తమ ఇష్ట దైవాన్ని కొలిచేందుకు పరిసర ప్రాంత ప్రజలు పూజా కార్యక్రమాలలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమా నికి ముగింపుగా ఇసుక స్థంభం మండపంలో స్వాములను ఆసీనుల గావించి,వేదపఠనం,ఆశీర్వచనాది కార్యక్రమాలను సనాతన పద్ధతిలో నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో,వేదికపై భోగమంటపాది కార్య క్రమాలను జరిపారు. అందులో సుదర్శన,ఆళ్వారులను ఆవాహనం చేసి, శ్రీనృపుని వేంచేపుచేసి,కలశ,విశ్వక్సేన ఆరాధన,వాసుదేవ పుణ్యాహ వాచనం, బృహస్పతి పూజ,సరస్వతి,అష్టదిక్పాల కుల పూజలు చేశారు. వేదమూర్తు లైన విప్రులు,ఆలయాల అర్చకులచే శ్రీనృసింహునికి దివ్యార్చనలు, ఆరాధనో త్సవాలు నిర్వహించారు. చతుర్వేద సహిత వేదసభను ఏర్పాటు గావించారు .ఋగ్వేదంచే స్వామిని ఆనంద పరిచి, యజుర్వేదముచే లోక కళ్యాణార్థం అభయ హస్తం చూపించి,సామ వేద ముచే సంగీత గానకళాభివృద్ధి గావించి, అధర్వణ వేదముచే లోకము నందు సుఖ శాంతులు వర్ధిల్లుటకు, ఆయురా రోగ్యాదులు కలుగ జేయుటకు చతుర్వేదములతో,వేదమూర్తులైన విప్రోత్తములు సుస్వర మంత్రోచ్చారణ లచే స్వామిని సేవించారు. సంగీత రత్న నరహరి శర్మ సంగీత సభలో భాగంగా శాస్త్రీయ సంగీత కచేరీ నిర్వహించారు. దేవస్థానం ఈఓ శ్రీనివాస్ సంకటాల, ట్రస్టబోర్డు కమిటీ అధ్యక్షుడు జక్కు రవీందర్,సభ్యులు శ్రీధర్,సాయి, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ దేవయ్య,తిరుపతి వావిలాల మార్గ నిర్దేశం చేసిన అర్చకులు కార్యక్ర మాలను నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.



## 99 రోజుల ప్రణాళికను అమలు చేయాలి

**-ఎంపీడీవో సాదినేని ప్రియాంక**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** కమాన్‌పూర్ మండలంలో 99 రోజుల ప్రణాళికను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఎంపీడీవో సాదినేని ప్రియాంక కోరారు. శుక్రవారం కమాన్‌పూర్‌లో రంగు సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో,జూలపల్లిలో పోల్ దాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో, పెంచికలపేటలో పల్లె మాధవి నారాయణ ఆధ్వర్యంలో ప్రణాళిక పనులను గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక శుక్రవారం నుండి 15వతేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం రోజున ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులను ప్రజాప్రతినిధులు అధికారులు నిర్వహించారు. దీనికిగాను ప్రతి రోజు క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం పనులు నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో తొలగించారు. ఆయా వేర్వేరు జరిగిన కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ ఎండి రఫీక్ సోహెల్,వార్డు సభ్యులు గొడిసెల స్వామి, మెరుగు కుమార్,భోగి లక్ష్మీ,తోటి రాజు,జూలపల్లి కారోబార్ బర్ల భూమయ్య వార్డు సభ్యుడు చొప్పరి సంతోష్,ఉద్యమమురి పద్మ,ఏఎన్ఎం మెటిల్డా,పెంచికలపేట ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్,కార్యదర్శి సూది రెడ్డి ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంటలో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"కార్యక్రమం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 06 :** మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రభుత్వం చేపడుతున్న"ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఈరోజు రేణికుంట గ్రామపంచాయతీ ఆవరణలో ఈ గ్రామాన్ని పరిశుభ్రంగా,పచ్చగా ఉంచేందుకు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణాన్ని సందర్శించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా పరిశుభ్రతను పాటించి, పచ్చ దనాన్ని పెంపొందించాలని,గ్రామంలో స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి ఎంపీఓ శ్రీనివాస్ గారు,వార్డు సభ్యులు కొర్రి వంశీ,బోయిని శంకరయ్య, బావండ్ల ప్రవీణ్,కనపర్తి చంద్రశేఖర్, ఏ.ఇ సాయిశ్రీజ మరియు ఆశకార్యకర్తలు, అంగవాడి టీచర్స్,స్కూల్ టీచర్స్ ప్రజలు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా చేస్తా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** కమాన్‌పూర్ మండలం వీరబల్లి గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తా అని గ్రామ సర్పంచ్ బొంగుని సదయ్య అన్నారు. పేరపల్లి గ్రామపంచాయతి సర్పంచ్ బొంగోని సదయ్య ఆధ్వర్యంలో రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణలో భాగంగా మంచినీటి బావి వద్ద కొత్త మోటర్ బిగింపు మరియు ఎల్లమ్మ గుడి వద్ద, 3వ వార్డులో చేతి పంపులు మరమ్మతులు చేయడం జరిగింది., అలాగే గ్రామంలో పనిచేయని చేతిపంపులను రిపేరు చేయడం జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ కార్యదర్శి సాయి శ్రీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# పార్లమెంటులో బీసీ రిజర్వేషన్ బిల్లుకై పోరాడాలి

**-40 కులాలను ఓబిసిలో చేర్చాలి**
**-ఎంపీ వంశీకృష్ణకు బీసీ జేఏసీ వినతి**


పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** ఈనెల 16 నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా బిల్లు ప్రవేశ పెట్టేలా కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ ఎంపీని కోరారు. ఈమేరకు శుక్రవారం హైదరాబాద్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో జనాభా పద్ధతి ప్రకారం బిసిలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు దక్కాల్సిందేనన్నారు.ఆదిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా కాంగ్రెస్ ఎంపీలు చొరవ చూపాలని కోరారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అవసరమైతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ప్రైవేట్ బిల్లు పెడతా మని ఇటీవల హైదరాబాద్ లో చెప్పారని ఆదిశగా కృషి చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన బీసీ కులాలను కేంద్ర ప్రభుత్వం కూడా ఓబీసీ జాబితాలో చేర్చేలా ఒత్తిడి పెంచేలా పార్లమెంట్లో ప్రస్తావించాలని ఎంపీని కోరారు. తెలంగాణలో 130 కులాలను రాష్ట్ర ప్రభుత్వం బీసీలుగా గుర్తించగా అందులో 90 కులాలు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఓబీసీ కేటగిరీలో ఉన్నాయన్నారు. మిగిలిన 40 కులాలు మాత్రం ఓబీసీ కేటగిరీలో లేకపోవడంతో తీవ్ర గందరగోళం నెలకొందని ఎంపీకి వివరించారు. ఈ 40 కులాలను ఓబీసీలో చేర్చాలని సతీష్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# ప్రాణం తీసిన సీఎంఆర్ ధాన్యం


మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు బంధువులు రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. ఈ సంఘటన కొత్తగట్టులో విషాదం నింపింది.

**(కోరం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**
"కస్తమ్స్ మిల్లింగ్ రైస్"ఓ రైస్ మిల్లర్ భార్య ఆత్మహత్యకు కారణమైంది .శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన తణుకు సురేష్ రైస్ రైస్ మిల్లర్‌గా ఉన్నారు.ఆయన భార్య తణుకు స్వప్న (42) పేరుమీద లైసెన్స్ పొంది సిఎంఆర్ ధాన్యం పొందినట్లు తెలుస్తోంది.సీఎంఆర్ ధాన్యాన్ని పట్టించి ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ ప్రాంతంలో చాలామంది మిల్లర్లు ధాన్యాన్ని ఇవ్వలేదు. దీంతో అధికారులు మిల్లర్లపై ఒత్తిడి తెచ్చారు.అలాగే రైస్ మిల్ పేరు మీద కూడా బ్యాంకులో రుణాన్ని పొందారు.ఆ రుణాన్ని చెల్లించడంలో కూడా జాప్యం కావడంతో బ్యాంకు అధికారులు ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో మానసికంగా ఆందోళన చెందిన స్వప్న శుక్రవారం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.2021లో ప్రభుత్వ నుండి ధాన్యం పొందానని కానీ,ఆనాడు కురిసిన వర్షానికి ధాన్యం తడిచినందువల్లే తాను లేవీ పెట్టలేకపోయానని, వ్యాపారంలోను నష్టపోయాన సురేష్ తెలిపినట్లు తెలుస్తోంది. సురేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఏది ఏమైనా సిఎంఆర్ ధాన్యం కారణంగా రైస్ మిల్లర్ భార్య కొత్తగట్టు గ్రామంలో మృతి చెందడం స్థానికంగా వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్వప్న

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే విజయ రమణా రావు మాట్లాడుతూ...మన ఆరోగ్యం బాగుంటేనే మన గ్రామ ఆరోగ్యం బాగుంటుందని దేశ వ్యాప్తంగా కల్తీ ఆహారం వాడకం వల్ల క్యాన్సర్ వ్యాప్తి పెరుగుతుందన్నారు.నూనె వాడకం తగ్గించాలని లేకపోతే గుండె సంబంధిత వ్యాధులకు అవకాశం కూడా ఉంటుం దని అన్నారు.మన సమస్య తీవ్రం అయ్యే వరకు వేచి చూడవద్దని, మొదటి దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స వల్ల త్వరగా మనం ఆరోగ్యవంతులం కావచ్చని అన్నారు. వైద్య క్యాంపులో బీపీ, షుగర్ గుర్తింపు పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని,షుగర్‌తో సర్వ రోగాలు వస్తాయని,దీనిని మంచి ఆహారపు అలవాట్లతో నియంత్రణలో పెట్టాలని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మెరుగైన వైద్య సేవలతో ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలందరూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధునాతన సేవలతో, క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలలో విజయం సాధిస్తూ పేద ప్రజలకు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సేవలంది స్తుందని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన నవజాతి శిశువులకు కూడా ప్రత్యేకంగా సేవలందిస్తున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారుస్తున్నా మని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా వైద్య సేవలను అందిస్తున్నామని వాటిని కూడా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్,ఎంపీడీఓ,జిల్లా వైద్యాధికారి, ప్రభుత్వ అధికారులు, పలు గ్రామాల సర్పంచులు మరియు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 6 :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు మరియు రానాపూర్ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శు క్రవారం పంపిణీ చేశారు.బసంత్ నగర్ అల్ట్రా సిమెంట్ పర్మినెంట్ కార్మికుల అధ్యక్షుడు బయ్యా మనోహర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దివ్యాంగులు మనోహర్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ధన్యవాదాలు తెలియజేశారు.



## శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 6 :** మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రొంపి కుంట గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అలాగే రొంపి కుంట గ్రామాన్ని పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దుతా అని రొంపికుంట సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్,వార్డు సభ్యులు పేర్కొన్నారు.శుక్రవారం రొంపి కుంట గ్రామంలో వాడల్లో చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ ద్వారా తొలగించి చదును చేశారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు.గ్రామంలో మిగిలిపోయిన పనులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఝాన్సీ ఉపసర్పంచ్ ముత్యం శ్యామ్ తోపాటు వార్డు సభ్యులు సుల్తానా,జంగిలి రాజు,భద్రపు మంజుల,కుందారపు కవిత,కొండి అనిల్, మిరాల రాజు,కారోబార్ సాకేత్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 6 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల స్తంభంపల్లి గ్రామ పరిధిలోని కొత్త పల్లె కు చెందిన ఆవునూరి రమేష్ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలిసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు మృతుని కుటుంబానికి శుక్రవారం రూ.5వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ ఉప సర్పంచ్ యాగండ్ల గంగయ్య ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో నక్క లక్ష్మణ్ యాదవ్, రాపాక మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఆర్చరీ పోటీల్లో తుమ్మ ఇషాన్ ప్రతిభ

**-బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి 06 :** కరీంనగర్ నగరానికి చెందిన తుమ్మ ఇషాన్ జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. మార్చి 02న కరీంనగర్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్చరీ పోటీల్లో ఇషాన్ ఈ ఘనత సాధించాడు.కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మ ప్రవీణ్ కుమార్ తనయుడైన తుమ్మ ఇషాన్, ఈ పోటీల్లో అండర్-13 కాంపౌండ్ విభాగంలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాడు. తన గురి తప్పని నైపుణ్యంతో ప్రత్యర్థులను వెనక్కి నెట్టి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు.జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన ఇషాన్, ఈ నెల 8వ తేదీన (మార్చి 08, 2026) హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా ఇషాన్ తల్లిదండ్రులు మరియు కోచ్ అభిషేక్ అతడిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే విధమైన ప్రతిభను కనబరిచి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, తద్వారా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు ఆకాంక్షించారు. ఇషాన్ సాధించిన ఈ విజయం పట్ల కరీంనగర్ ఆర్చరీ క్రీడాకారులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేసారు.

# బీజేపీ విధానాలతో దళితుల మనుగడకు ముప్పు

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజేంద్రపాల్ గౌతమ్**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 06 :** భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న దళిత వ్యతిరేక, అభివృద్ధి నిరోధక విధానాలను ఎండగడుతూ ఉద్యమించేందుకు దళితులంతా ఏకం కావాలని ఏఐసీసీ జాతీయ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్ పిలుపునిచ్చారు.శుక్రవారం గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన టీపీసీసీ ఎస్సీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజేంద్ర పాల్ గౌతమ్ మాట్లాడుతూ దళితులను అణగదొక్కేందుకు బీజేపీ, ఆ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తున్నదని ఘాటుగా విమర్శించారు. దళితులపై రాజకీయంగానే కాకుండా ఆధ్యాత్మిక పరంగానూ పెత్తనం చెలాయించాలని చూస్తున్నదని, ఈ కుట్రలను తిప్పి కొట్టకుంటే దళితుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ పాలకులు పథకం ప్రకారమే దళితులను విద్యకు దూరం చేస్తున్నారని, ఆ విధానాల ఫలితంగానే ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత విద్య వరకు విద్య దళితులకు, బడుగు బలహీనవర్గాలకు అందని ద్రాక్షగా తయారయిందని ఆయన విమర్శించారు. గత పన్నెండు సంవత్సరాలలో కేంద్ర బడ్జెట్ లో విద్యకు కేవలం రెండు శాతం మాత్రమే నిధులు కేటాయిస్తుండటం వల్ల కేంద్ర ప్రభుత్వ విధానమేమిటో తేటతెల్లమవుతున్నదని ఆయన పేర్కొన్నారు. అందువల్లనే దళితులకు, బడుగు బలహీనవర్గాల పిల్లలకు స్కాలర్ షిప్పులు కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాకుండా ప్రభుత్వరంగ విద్యా సంస్థలకు నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తున్నారని, తద్వారా పిల్లలు విద్యకు దూరమై కూలీ పనులు చేసుకునే పరిస్థితి కల్పించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**12న బాధ్యతల స్వీకరణ**

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన గాంధీ భవన్ లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం అనంతరం దళితులను సంఘటితం చేసి కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తోపాటు దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్లు,అన్ని దళిత సంఘాల నాయకులు హాజరవుతారని ఆయన వివరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,దళితులు అధిక సంఖ్యలో హాజరై ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ విభాగం సమన్వయకర్త శుక్లా, టీపీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్.ప్రీతం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రమేష్, టీపీసీసీ దళిత విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఉస్మానియా జాక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ స్పోర్ట్స్ గ్రౌండ్

# పనులు త్వరగా పూర్తి చేయాలి



**-తనుగుల చెక్ డ్యామ్ నిర్మించాలి**
**-సిర్సపల్లి డంప్ యార్డ్ ప్రతిపాదన రద్దు చేయాలి**
**-కల్వల ప్రాజెక్ట్ పూర్తి చేయాలి**
**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**చురకలు విలేఖరి వీణవంక మార్చి 06 :** శుక్రవారం కరీంనగర్‌లో జరిగిన ప్రజా పాలన సన్నాహక సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని పలు ముఖ్యమైన డిమాండ్లు చేశారు. హుజురాబాద్‌లో నిర్మాణంలో ఉన్న స్పోర్ట్స్ గ్రౌండ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.యువతకు క్రీడా సదుపాయాలు కల్పించేందుకు ఈ గ్రౌండ్ అవసరమని తెలిపారు.హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామం వద్ద ప్రతిపాదించిన డంప్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డంప్ యార్డ్ వల్ల కాలుష్యం పెరిగి రైతులు, ప్రజలకు నష్టం జరుగుతుందని అన్నారు.శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి వీణవంక మండల రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే జమ్మికుంట మండలం తనుగుల వద్ద మానేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్‌ను మళ్లీ నిర్మించాలని, ఇసుక మాఫియా ఆగదాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇల్లు ఎమ్మెల్యే కోటాలో ఇండ్లు ఇవ్వాలని ఆయన కోరారు.అలాగే నాగంపేట– బూజు నూరు,నాగంపేట-రాచపల్లి రోడ్లు మరియు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.వీణవంక మండల కేంద్రం లో డబుల్ రోడ్డు మధ్యలో పని ఆగిపోయింది అని వెంటనే రోడ్డు పని పూర్తి చెయ్యాలి అని కోరడం జరిగింది .కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కి హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చెయ్యాలని మరియు పెడింగ్‌లో ఉన్న పనులను పూర్తి చెయ్యాలి అని వినతి పత్రం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు.

# పీఎం సంసద్ ఖేల్ మహోత్సవ్ క్రీడాకారుల ప్రతిభకు వేదిక

**-అర్హత సాధించిన టీంలకు అంబేద్కర్ స్టేడియంలో క్రీడా పోటీలు షురూ**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఫిబ్రవరి 6 :** ఖేలోఇండియాలో భాగం గా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుమేరకు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర మంత్రివర్యు లు బండి సంజయ్ కుమార్ తలపెట్టిన ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్స వం ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రోజున కరీంనగర్ పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభము యయ్యాయి.కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం లోని అన్ని అసెంబ్లీ కేంద్రాల్లో వివిధ క్రీడా పోటీల్లో అర్హత సాధించి, విజేతలుగా నిలిచిన టీంలకు పోటీలు నిర్వహించారు.క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగా డి కృష్ణారెడ్డి,రెడ్డబోయిన గోపి , నగరపాలక సంస్థ మేయర్ డిప్యూటీ మేయర్ కోలగని శ్రీనివాస్,సునీల్ రావు ,కార్పొరేటర్లు హాజరయ్యారు.ఈ ప్రోగ్రాంకు హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన శైలిలో క్రీడలు ఒక భాగమని, క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకునే కాకుండా,మానసిక సమస్యలను దూరం చేస్తాయన్నారు.ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతా యన్నారు.క్రీడలు క్రమశిక్షణ, బృంద స్ఫూర్తి,వెట్టుగా పనిచేసే తత్వం, నాయకత్వ లక్షణాలు,వ్యూహరచన నైపుణ్యం,విమర్శనాత్మక ఆలోచన అలవాడేలా చేస్తాయన్నారు. ఖేటీ ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే అవసరం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రని తెలిపారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారుల ను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం ఈ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా ఈ క్రీడా పోటీలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ముఖ్యంగా యువతకు ఇదొక మంచి వేదిక అయిందన్నారు. పార్లమెంట్ పరిధిలో నిర్వహించే వివిధ క్రీడలకు మంచి రెస్పాన్స్ వచ్చిందని, అసెంబ్లీ స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచి అర్హత సాధించిన సాధించిన జట్టులకు పార్లమెంట్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పార్లమెంటు స్థాయిలో విజేతలుగా నిలిచే మొదటి, రెండవ స్థానం పొందిన టీంలకు ఈనెల 8న బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి,కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు,కేపీ చంద్ర, నాంపల్లి శ్రీనివాస్,తాటి ప్రభావతి, పెద్దపల్లి శ్రీలేఖ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుజ్జశ్రీనివాస్,ఎర్రం మహేష్,కరండ్ల మధుకర్,తణుకు సాయి కృష్ణ, శ్రవణ్, విమల్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కార్మిక నాయకుడు

# మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (బసంత్ నగర్) మార్చి 6 :** పాలకుర్తి మండలం బసంత్ నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీపర్మనెంట్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఇంకా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు,శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్య లో పాల్గొని మనోహర్ రెడ్డికి శుభా కాంక్షలు తెలియజేశారు.అభిమానుల సమక్షంలో కేక్‌కట్ చేసి స్వీట్లు తిని పించారు.మనోహర్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

**పాల్గొన్న ముఖ్యులు:**

ఈ వేడుకలో పలువురు ప్రముఖు లు పాల్గొని ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతుల ప్రసాద్ ఏదునూరి నారాయణ నగునూరి రమేష్ పురుషోత్తం తాజొద్దీన్ రాజేంద్రప్రసాద్ కృష్ణ ప్రసాద్ మేడి రమేష్ కే నరేష్ అనుపెల్లి శ్రీనివాస్ రాజేంద్రప్రసాద్ మెదగోని రమేష్ చింతకింది రమేష్ గుంపుల శంకర్ కన్నం సంపత్ ముబీన్ మిట్టపల్లి సతీష్ గాలిపల్లి శ్రీనివాస్ సుద్దాల కుమార్, ఏ ఓదెలు ఎల్ల శంకర్ గజానంద్ బుర్ర దామోదర్ మేకల శంకర్ పి రామ్నారాయణ దేవి శ్రీనివాస్ పూసాల నారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి అందరు కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అతిథులు కొనియాడారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ఎల్లారెడ్డిపేటలో సమీక్షా సమావేశం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 06 :** ఎల్లారెడ్డిపేట మండలం లోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పై 10 శాఖలమండల స్థాయి అధికారులతో, పంచాయతీ కార్యదర్శులతో ఎల్లారెడ్డి పేట మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖల లైన్ డిపార్ట్‌మెంట్‌లతో మండల స్థాయి అధికారులు పరస్పర సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఎల్లారెడ్డిపేట మండలంలో 100 శాతం విజయవంతం చేయాలని అధికారులు సూచించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్తయ్య, తహసిల్దార్ సుజాత,మండల విద్యాధి కారి కృష్ణహరి,మండల వైద్యాధికారి సరియా అంజుము,మండల పంచాయతీ



అధికారి జోగం రాజు,ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ చంద్రశేఖర్ ,ఐకెపి ఏపీఎం,జాతీయఉపాధి హామీ పథకం ఏపీఓ,హౌసింగ్ ఇంజనీర్, ఐసిడిఎస్ సూపర్వైజర్,మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.